

**4**

## పోలీస్ కీర్తి ప్రతిష్టలను పెంచాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా


అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

గురువారం 21, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :245 | పేజీలు :06




## భద్రత.. బాధ్యత

మంత్రి సీతక్క.. ఎంపీ కావ్య **5**

# దూకుడు పెంచిన ఏసీబీ

- సమాచారం అందగానే పక్కా ప్రణాళికతో ముందుకు..
- అవినీతి నిరోధక శాఖ వలకు చిక్కుతున్న లంచగొండి ఉద్యోగులు
- తాజాగా మానుకోట కలెక్టరేట్‌లో దాడులు
- రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి
- సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ కార్యదర్శి..
- వరుస ఘటనలతో అవినీతిపరుల గుండెల్లో రైళ్లు
- టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబర్‌కు పెరుగుతున్న కాల్స్..



# అక్రమార్కుల్లో దడ.. **2**

సామాన్యుడు ఏదైనా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే చేయి తడపనిదే అధికారులు పని చేయడంలేదు. దీంతో విసిగిపోతున్న ప్రజలు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ని ఆశ్రయిస్తున్నారు. సమాచారం అందిన వెంటనే అధికారులు పక్కా ప్రణాళికతో దాడులు చేస్తున్నారు. నిత్యం ఏదో ఒకచోట లంచగొండి అధికారుల భరతంపడుతూ అక్రమార్కులను కటకటాలకు పంపుతున్నారు. ఏసీబీ వరుస దాడులు రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశ మవుతున్నాయి. అవినీతిపరుల గుండెల్లో దడ పుట్టిస్తున్నాయి. తాజాగా మహబూబాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఏసీబీ రైడ్స్ కలకలంరేపాయి. మానుకోట కలెక్టరేట్‌లోని జిల్లా సర్వే, భూమి రికార్డుల కార్యాలయంలో అధికారి జ్యోతిశర్మబాయి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదుచేశారు. భూమికి సంబంధించిన డ్యాక్యుమెంట్లు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేయడంతో బాధిత రైతు ఏసీబీని ఆశ్రయించాడు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆత్మకూరు పంచాయతీ కార్యదర్శి రూ. 10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ వలకు చిక్కాడు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే.. 1064 నంబర్‌కు ఫోన్ చేయాలని ఏసీబీ అధికారులు సూచిస్తున్నారు.

— అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి





రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి



సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ కార్యదర్శి..



# శంకర్ నాయక్ దౌర్జన్యం..



**4**

- మాజీ ఎమ్మెల్యే అనుచరుల బరితెగింపు
- భూమిపైకి వస్తే చంపేస్తామంటూ వార్నింగ్
- మాపై దాడి చేసి.. విలువైన వస్తువులు లాక్కున్నారు
- పసుపు కుంకుమ కింద తల్లిదండ్రులు ఇచ్చిన ల్యాండ్‌పై కన్నేశారు
- మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై మహిళ ఫిర్యాదు
- సుబేదారి పీఎస్‌లో కేసు నమోదు.. సీరియస్‌గా తీసుకున్న యంత్రాంగం
- గతంలోనూ బీఆర్ఎస్ నేతపై భూకబ్జా ఆరోపణలు..

మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నేత బానోత్ శంకర్‌నాయక్ మరో వివాదంలో చిక్కుకున్నారు. తాజాగా ఆయనపై భూ కబ్జాయత్నం కేసు నమోదైంది. హన్మకొండ హంటర్ రోడ్డు దుర్గాదేవి కాలనీలోని తన 497 గజాల స్థలాన్ని శంకర్‌నాయక్ .. ఆయన అనుచరులు కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని జల్లిపల్లి పద్మావతి అనే మహిళ సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

—అక్షరదర్బార్, హన్మకొండ

# తగ్గేదేలే..!

- అధికారుల సమక్షంలోనే ఇసుక లారీల రవాణా
- అధికారులతో మాట్లాడిన ఇసుక కింగ్
- 'అక్షరదర్బార్' ఎఫెక్ట్

**03**



## స్కూల్ బస్సు కింద పడి బాలుడి మృతి **2**

జనగామ జిల్లా రత్యా తండాలో విషాదం

## బీఆర్ఎస్ ధర్నాకు గ్రీన్ సిగ్నల్ **5**

షరతులతో 25న నిర్వహించాలన్న హైకోర్టు

గురువారం
21.11.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# అక్రమార్కుల్లో దడ

- దూకుడు పెంచిన ఏసీబీ
- సమాచారం అందగానే పక్కా ప్రణాళికతో ముందుకు..
- అవినీతి నిరోధక శాఖ వలకు చిక్కుతున్న లంచగొండి ఉద్యోగులు
- తాజాగా మానుకోట కలెక్టరేట్‌లో దాడులు
- రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి
- సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ కార్యదర్శి..
- వరుస ఘటనలతో అవినీతిపరుల గుండెల్లో రైళ్లు
- టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబర్‌కు పెరుగుతున్న కాల్స్..

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: సామాన్యుడు ఏదైనా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే చేయి తడపనిదే అధికారులు పని చేయడంలేదు. దీంతో విసిగిపోతున్న ప్రజలు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ని ఆశ్రయిస్తున్నారు. సమాచారం అందిన వెంటనే అధికారులు పక్కా ప్రణాళికతో దాడులు చేస్తున్నారు. నిత్యం ఏదో ఒకచోట లంచగొండి అధికారుల భరతంపడుతూ అక్రమార్కులను కటకటాలకు పంపుతున్నారు. ఏసీబీ వరుస దాడులు రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. అవినీతిపరుల గుండెల్లో దడ పుట్టిస్తున్నాయి. తాజాగా మహబూబాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఏసీబీ రైడ్స్ కలకలంరేపాయి. మానుకోట కలెక్టరేట్‌లోని జిల్లా సర్వే, భూమి రికార్డుల కార్యాలయంలో అధికారి జ్యోతిశర్మబాయి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెండ్‌గా పట్టుకొని కేసు నమోదుచేశారు. భూమికి సంబంధించిన డ్యాక్యుమెంట్లు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేయడంతో బాధిత రైతు ఏసీబీని ఆశ్రయించాడు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆత్మకూరు పంచాయతీ కార్యదర్శి రూ. 10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ వలకు చిక్కాడు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే.. 1064 నంబర్‌కు ఫోన్ చేయాలని ఏసీబీ అధికారులు సూచిస్తున్నారు.

## తహసీల్దార్ అరెస్ట్.. రిమాండ్

ఇసుక ట్రాక్టర్ రిలీజ్ ఆర్డర్ జారీచేసేందుకు బాధితుడి వద్ద రూ. 1 లక్ష డిమాండ్‌చేసిన పెద్దపల్లి జిల్లా అంతర్గాం తహసీల్దార్ ఉయ్యాల రమేష్ మంగళవారం అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు. రూ. 12 వేలకు డీల్ కుదిరింది. రూ.12 వేల నగదును ఆర్ఐ శ్రీధర్‌కు లంచం ఇవ్వగా.. శ్రీధర్ తహసీల్దార్ కార్యాలయంలో వెళ్తూ ఏసీబీ అధికారులను చూసి డబ్బులు కార్యాలయం బయట వేసి పరారయ్యాడు. తహసీల్దార్ డబ్బులు డిమాండ్‌చేసిన దృశ్యాలు బాధితుడు స్పై కెమరాలో రికార్డవడంతో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తహసీల్దార్ రమేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిం చారు.

## ఈనెలలోనే ఇద్దరు ఎస్సైలు..

కామారెడ్డి జిల్లా లింగంపేట ఎస్సై అరుణ్, రైటర్ రామస్వామి లంచం తీసుకుంటూ ఈనెల 14న రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడ్డారు. ఒక కేసు విషయంలో ఎస్ఐ డబ్బులు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. వారి సూచనలు మేరకు డబ్బులు ఇస్తుండగా అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, నవంబర్ 11న జిల్లాలోని వర్ని ఎస్సై కృష్ణ కుమార్ ఏసీబీ వలకు చిక్కారు. ఓ వ్యక్తి నుంచి రూ.20వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. వర్నిలో భూవివాదం జరిగింది. అందులో ఓ వ్యక్తి తన పేరు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయవద్దని ఎస్ఐని కోరాడు. దీంతో రూ.50 వేలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.20 వేలు ఇస్తానని బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచన మేరకు బాధితుడు లంచం ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు.

## 11న మహబూబ్ నగర్ డీఈవో..

మహబూబ్‌నగర్ డీఈవో రవీందర్ ఉపాధ్యాయుడి భర్త నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. టీచర్‌కు దక్కాల్సిన సీనియారిటీ దక్కకపోవడంతో తనకు న్యాయం చేయాలని పలుమార్లు డీఈవోకు విజ్ఞప్తి చేశారు. అయితే.. అందుకు డీఈవో 50 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆ టీచర్, ఆమె భర్త ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పథకం ప్రకారం డీఈవో ఇంటికి వెళ్లి.. 50 వేల రూపాయలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. డీఈవోను అదుపులోకి తీసుకొని రూ. 50 వేలు స్వాధీనం చేసుకున్నారు.

## రేగళ్ల పంచాయతీ కార్యదర్శి ..

నవంబర్ 5న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి పుల్లయ్యను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం ఎన్‌వోసీ ఇవ్వడానికి పుల్లయ్య రూ.18 వేలు లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా.. పథకం ప్రకారం రూ.18 వేలు ఇస్తుండగా పుల్లయ్యను ఏసీబీ అధికారులు పట్టుకుని కోర్టులో హాజరుపర్చారు.

## ఆసిఫాబాద్ జిల్లాలో ఇద్దరు..

ఈనెల 2వ తేదీన కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇద్దరు లంచగొండి అధికారులను ఏసీబీ టీమ్ పట్టుకుంది. ఓ వ్యక్తి రూ.9.10 లక్షల విలువైన సీసీ రోడ్డు పనులు చేశారు. దానికి సంబంధించిన చెక్కును ఇవ్వడానికి పోచంలొద్ది (గ్రామ పంచాయతీ) ప్రత్యేక అధికారి డీ తిరుపతి, జండాగూడెం, పోచంలొద్ది గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.శేఖర్ రూ.12 వేల లంచం డిమాండ్ చేశారు. డబ్బులు ఇస్తుండగా.. ఏసీబీ అధికారులు వీరిద్దరినీ పట్టుకున్నారు.

## కొత్తగూడెం మెడికల్ కాలేజీలో..

గతనెల 29న కొత్తగూడెం మెడికల్ కాలేజీలో రూ.3 లక్షలు లంచం తీసుకుంటుండగా కళాశాల ఏవో ఖలీల్, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్‌ను అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మెడికల్ కాలేజీలోని ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ సాలరీ బిల్లుల కోసం ఏవో ఖలీల్ రూ. 7 లక్షలు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. దీంతో కళాశాలలో రూ. 3 లక్షలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.

## రాజేంద్రనగర్ ఏఈఈ..

అక్టోబర్ 29వ తేదీన హైదరాబాద్ నగరంలో మరో లంచగొండి అధికారిని ఏసీబీ బృందం పట్టుకుంది. చేసిన పనిని ఎంబుక్‌లో నమోదు చేయడం కోసం.. జీహెచ్‌ఎంసీ 11వ సర్కిల్, రాజేంద్రనగర్ ఏఈఈ వెంకొబా.. రూ.50 వేలు డిమాండ్ చేశారు. దీంతో పనులు చేసిన గుత్తేదారు.. ఏసీబీని ఆశ్రయించారు. డబ్బులు తీసుకుంటుండగా.. వెంకొబాను అధికారులు పట్టుకున్నారు.

## గత నెల 23న లైన్ ఇన్స్పెక్టర్..

అక్టోబర్ 23న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఎలక్ట్రిసిటీ లైన్ ఇన్‌స్పక్టర్ నాగరాజు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. విద్యుత్ సరఫరా విషయంలో ఓ వ్యక్తిని రూ.26 వేలు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో బాధితుడి నుంచి నగదు తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు.






రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి



సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ కార్యదర్శి..



## సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ సెక్రటరీ..

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి సచిన్ కుమార్ ఇవాళ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు. హౌజ్ నెంబర్ కోసం గ్రామస్తుడిని రూ. 30వేలు డిమాండ్ చేయగా.. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఇవాళ బాధితుడి నుంచి రూ. 10 వేలు తీసుకుంటూ దొరికిపొయాడు.

## భూపాలపల్లి జిల్లాలో ఈఈ..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంపతి దిలీప్‌కుమార్ తాడిచెర్ల గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని రూ. 10వేలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా వారి సూచన మేరకు ఈఈకి లంచం ఇస్తుండగా అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇలా.. ప్రతీరోజూ ఏదో ఒకచోట అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేసి.. లంచగొడి ఆఫీసర్లను పట్టుకుంటున్నారు. ఎవరైనా అధికారి డబ్బులు డిమాండ్ చేస్తే.. తమకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేస్తున్నారు.

---

# స్కూల్ బస్సు కింద పడి బాలుడి మృతి

### జనగామ జిల్లా రత్యా తండాలో విషాదం

అక్షరదర్బార్, జనగామ: స్కూల్ బస్సు చక్రాల కింద నలిగి రెండేళ్ల బాలుడు మృతి చెందిన విషాద ఘటన జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు... కొడకండ్ల మండలం రత్యా తండాకు చెందిన వాంకుడోత్ రమేష్ కుమారుడు శ్రీహాన్ (2) బస్సు కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. రమేష్ కుమార్తె బాలయేసు పాఠశాలలో చదువుతోంది. గురువారం ఉదయం రమేష్ భార్య తన కుమార్తెను స్కూల్ బస్సు ఎక్కించడానికి కుమారుడు శ్రీహాన్‌తో కలిసి బస్సు వద్దకు వచ్చింది. కూతురుని బస్సు ఎక్కించి ఆమెతో మాట్లాడుతున్న క్రమంలో శ్రీహాన్ బస్సు సమీపానికి చేరుకున్నాడు. డ్రైవర్ బస్సును కదిలించగానే బాలుడు బస్సు చక్రం కిందపడిపోయాడు. బాలుడు అరవడంతో డ్రైవర్ బస్సును ఆపినప్పటికీ అప్పటికే శ్రీహాన్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





అధికారుల ముందు నుంచే దర్జాగా వెళ్తున్న ఇసుక లారీలు





గోదావరిలో మట్టి కోసం తవ్విన భారీ గుంతలు

# తగ్గేదేలే..!

- అధికారుల సమక్షంలోనే ఇసుక లారీల రవాణా
- అధికారులతో మాట్లాడిన ఇసుక కింగ్
- 'అక్షరదర్బార్' ఎఫెక్ట్

అక్షర దర్బార్, మహాదేవపూర్: మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి ప్రాజెక్టు ఇరిగేషన్ భూమిలో ఆ శాఖ మట్టితోనే రోడ్లు వేసి ఇసుక రవాణాకు రంగం సిద్ధం చేయటంపై 'అక్షరదర్బార్' లో బుధవారం 'ఇష్టా రాజ్యం' శీర్షికన కథనం ప్రచురితం కావటంతో ఇరిగేషన్ శాఖ అధికారులైన డీఈ సురేష్, ఏఈ వలిలు గురువారం ఎంక్వయిరీ జరిపారు. కాగా, ఇసుక కింగ్ గా పేరుగాంచిన ఇసుక క్వారీ యజమాని తగ్గేదేలే.. అనే రీతిలో వారి ముందు నుంచే ఇసుక లారీల రవాణా సాగించటం గ్రామస్తులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఎంక్వయిరీకి వచ్చిన అధికారుల ముందే ఇసుక లారీలను ఇరిగేషన్ శాఖ భూమిలో నుంచి రవాణా కొనసాగిస్తుండటం గమనార్హం. ఇసుక కింగ్ గా పేరుగాంచిన ఆ యజమాని ఏది ఏమైనా ఇసుక లారీల రవాణా కొనసాగుతుందని తేల్చి చెప్తున్నట్లు గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు. ఎంక్వైరీకి వెళ్లిన అధికారుల ముందు నుండే ఇసుక లారీలను రవాణా చేస్తూ తన సత్తా ఏమిటో చాటి చెప్పటం విశేషం. 'అక్షరదర్బార్' కథనానికి స్పందించిన ఇరిగేషన్ శాఖ ఎంక్వయిరీకి వెళ్లిన అధికారుల ముందు నుండి లారీలు వెళుతుండటం పలు విమర్శలకు దారి తీస్తుంది.

### - గోదావరిలో గుంతలు

గోదావరిలో భారీ మెషిన్లతో గుంతలు తీసి మరి మట్టిని రోడ్లకు వినియోగించటం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై టిఎస్ఎండిసి ప్రాజెక్టు అధికారి వివరణ కోరడానికి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం గమనార్హం.

### అప్లై చేశారు కానీ పర్మిషన్ ఇచ్చిందో రాలేదో తెలీదు..

### - ఇరిగేషన్ డీఈ సురేష్

ఇరిగేషన్ శాఖ భూమిలో నుంచి జరుగుతున్న అక్రమాలపై ఇరిగేషన్ డీఈ సురేష్ ను వివరణ కోరగా గత నాలుగు ఐదు నెలల క్రితమే పర్మిషన్ కోసం లెటర్ పెట్టారని పర్మిషన్ వచ్చిందో రాలేదో తనకు తెలియదని చెప్పడం విడ్డూరం. కాగా ఈ విషయమై ఇరిగేషన్ ఈఈ తిరుపతిరావుకు ఫోను చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం పట్ల అధికారులు ఇసుక క్వారీ యజమానుల మధ్య సఖ్యత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

## నేను ఎవరి భూమిని కబ్జా చేయలేదు

### ప్రభుత్వ ఉద్యోగినని నాపై ఆరోపణలు

### నాచినపల్లి గ్రామస్తుడు అకెలి స్వామి

అక్షర దర్బార్, దుగ్గొండి : నేను ఎవరి భూమిని కబ్జా చేయలేదని నేను ప్రభుత్వ ఉద్యోగినని నాపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ నన్ను ఇబ్బందులకు గుర్తిస్తున్నారని నాచినపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ విద్యుత్ ఉద్యోగి స్వామి ఆవేదన వ్యక్తం చేశాడు గురువారం మండలంలోని గిర్ని బావిలొని ఏర్పాటు చేసిన విలేకరుల విలేకరుల సమావేశంలో స్వామి మాట్లాడారు.. మండలంలోని నాచినపల్లి గ్రామంకు చెందిన స్వామి అని నేను కొంతకాలంగా విద్యుత్ రంగంలో చిరు ఉద్యోగిగా పని చేస్తున్నాను ఈ క్రమంలో తాను సంపాదించిన కొంత డబ్బుతో 2020లో రమేష్ అనే వ్యక్తి దగ్గర గిర్ని బావిలోని సర్వే నెంబర్217, 245/1,245/5/1లలో గ్రామపంచాయతీ లేఔట్ లో అన్ని పర్మిషన్లు ఉన్న ప్లాట్ ను తాను కొనుగోలు చేయడం జరిగింది ఇట్టి ప్లాట్ ను 20 21 లో రిజిస్ట్రేషన్ చేసుకొని కాగితాలన్నీ నా దగ్గర ఉన్నాయని అన్నారు ఈ క్రమంలో తన ప్లాట్ లో వచ్చినటువంటి చెట్టును నరికి వేయగా నా భూమి ఆక్రమిచారని కొంతమంది నాపై కేసులు పెడుతు ఇబ్బందులకు గురి చేస్తున్నారు నేను భూమి ఆక్రమించిన దాంట్లో ఎలాంటి నిజం లేదని నన్ను ఇబ్బందికి గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

## మృతుల కుటుంబాలకు సోద రామకృష్ణ పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలంలోని కామారెడ్డి పల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సిపతి చేరాలు, పరకాల మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో దుబాసి మెట్టయ్య అనారోగ్యంతో మరణించగా వారి పార్థివదేహాలనకు నివాళులర్పించి వారి అంత్యక్రియలో పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన మున్సిపల్ పరిధి లోని రెండవ వార్డులో రిటైర్డ్ మున్సిపల్ సిబ్బంది ఒంటేరు లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజి రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు చిన్న సారయ్య, ఏకు రాజు, మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, మాజీ ఎంపిటిసి కొత్తపెల్లి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

### -ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

అక్షర దర్బార్, సంగెం : సంగెం మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న గిరిజన బాలుర వసతి గృహన్ని మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ సీత పళచోళ్ల తో పాటు వారి బృందం గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా వారి కుటుంబాలు అభివృద్ధి చెందడమే కాక సామాజికాభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమ కావాలని ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని కోరారు. మహిళల ఆర్థిక సాధికారత విహబ్ సీఈఓ శ్రీమతి సీత పళచోళ్ల మాట్లాడుతూ... మహిళలు ముందుకు వెళితే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి, కందగట్ల నరహరి, మరియు మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయండి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలల్లోకి విస్తృత ప్రచారం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మండలం గొల్ల బుద్ధారంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కళాయాత్రలో శాసనసభ్యులు పాల్గొన్నారు. ఓనపాకల కుమార్ కళాబృందం, సభ్యులు నిర్వహిస్తున్న కళాయాత్ర ప్రజలలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించడానికి ప్రాముఖ్యతనిస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన. కళాయాత్ర కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో కమ్మల ప్రవీణ్ కుమార్, చిలుముల మధుబాబు, పులి రాధిక, జాడి సుమలత, సేగ్గం శిరీష, కాస స్వాతి, గడ్డం నాగమణి, చీకట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

భూపాలపల్లి రూరల్ మండలంలోని కమలాపూర్, నాగారం, ఆజంనగర్, నందిగామ, దీక్షకుంట, పంబాపూర్, గొల్లబుద్ధారం, నేరేడుపల్లి, వజినేపల్లి, గొర్లవీడు, కొంపల్లి, ఎస్.ఎం కొత్తపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రారంభించారు. అనంతరం చికెన్ పల్లి గ్రామంలో బొడ్రాయి పున: ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు చేశారు






## కోడిగుడ్లలో పురుగులు

అక్షర దర్బార్,మహాదేవపూర్ : అంగన్వాడి సెంటర్లలో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేస్తున్న కోడిగుడ్లలో పురుగులు వెలువడుతున్నాయి. తాజాగా మహాదేవపూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో బాలింతరాలకు గుడ్లు పంపిణీ చేయగా కూర వండుకోవడానికి గుడ్డును పగలకొట్టగా అందులో పురుగులు వెళ్లాయి. నాసిరకం గుడ్లను పంపిణీ చేస్తున్న అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోవడం లేదు. నాసిరకం గుడ్లను పంపిణీ చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలపై మరియు వాటిని సప్లై చేస్తున్న కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# శంకర్ నాయక్ దౌర్జన్యం!

- మాజీ ఎమ్మెల్యే అనుచరుల బరితెగింపు
- భూమిపైకి వస్తే చంపేస్తామంటూ వార్నింగ్
- మాపై దాడి చేసి.. విలువైన వస్తువులు లాక్కున్నారు
- పసుపు కుంకుమ కింద తల్లిదండ్రులు ఇచ్చిన ల్యాండ్‌పై కన్నేశారు
- మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై మహిళ ఫిర్యాదు
- సుబేదారి పీఎస్‌లో కేసు నమోదు.. సీరియస్‌గా తీసుకున్న యంత్రాంగం
- గతంలోనూ బీఆర్ఎస్ నేతపై భూకబ్జా ఆరోపణలు..



అక్షరదర్బార్, హన్మకొండ: మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నేత బానోత్ శంకర్‌నాయక్ మరో వివాదంలో చిక్కుకున్నారు. తాజాగా ఆయనపై భూ కబ్జాయత్నం కేసు నమోదైంది. హన్మకొండ హంటర్ రోడ్డు దుర్గాదేవి కాలనీలోని తన 497 గజాల స్థలాన్ని శంకర్‌నాయక్ .. ఆయన అనుచరులు కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని జల్లిపల్లి పద్మావతి అనే మహిళ సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి స్థలంలో ఏర్పాటు చేసిన కంటెయినర్ హోంతోపాటు వస్తువులను ధ్వంసం చేయడంతోపాటు తన భర్త, కుమారుడిపై దాడి చేశారని, ఫోన్లను లాక్కున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యేపై ఈనెల 20న ఆమె ఫిర్యాదు చేయగా సుబేదారి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ స్థలాన్ని ఎలాగైనా తమనుంచి లాక్కోవాలని చూస్తున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గతేడాది సైతం తన మనుషుల్ని పంపించి.. తమపై దౌర్జన్యం చేయించాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో సైతం స్థానిక పోలీస్ స్టేషన్ లో క్రైమ్.నంబర్ 789/2023 న కేసు నమోదైందని, అయినా.. ఇప్పుడు మళ్లీ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు శంకర్‌నాయక్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

# పోలీస్ కీర్తి ప్రతిష్టలు పెంచాలి

- ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా పనిచేయండి
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- మడికొండలోని పోలీస్ శిక్షణా కేంద్రంలో దీక్షాంత్ పరేడ్
- 246 మంది స్టయిపెండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళ పాసింగ్ అవుట్



అక్షరదర్బార్, కాజీపేట: శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, డిపార్ట్‌మెంట్ కీర్తి ప్రతిష్టలు పెంపొందించే దిశగా నిరంతరం ప్రజల సేవకు అంకితంకావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళకు పిలుపునిచ్చారు. తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకున్న 246 మంది స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళ (సివిల్) పాసింగ్ అవుట్ పరేడ్‌ను (దీక్షాంత్ పరేడ్) గురువారం మడికొండలోని సిటి పోలీస్ శిక్షణా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరై ముందుగా ట్రైనీ కానిస్టేబుళ్ళ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ట్రైనీ కానిస్టేబుళ్ళ చేత సీటీసీ ప్రిన్స్‌పాల్ రవి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది పోలీసులు మాత్రమేనని అన్నారు. ముఖ్యంగా శాంతి భద్రతలను పరిరక్షించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ప్రజల హక్కులు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా స్నేహపూర్వకంగా వ్యహరించాలని అన్నారు. ప్రలోభాలకు లొంగకుండా నీతి, నిజాయితీ విధులు నిర్వహించే పోలీసులకు సమాజంలో గౌరవ మర్యాదలు పెరగడంతో పాటు, అధికారుల గుర్తింపు వుంటుందన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన నాగరాజు, రవి, శశిధర్ గౌడ్‌లకు సీపీ జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, శ్రీనివాస్, వైస్ ప్రిన్స్‌పాల్ రమణబాబు, ఏసీపీలు తిరుమల్, సురేంద్ర, అనంతయ్య, ఆర్ఐ ఉదయ్‌భాస్కర్, శ్రీనివాస్, శ్రీధర్, స్పర్జన్‌రాజ్, ఇన్స్‌స్పెక్టర్లు రవికుమార్, మంగీలాల్, కిషన్‌తోపాటు ఎస్సైలు, ఆర్ ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో
# ఇద్దరు యువకులు మృతి

- ఆగి ఉన్న టిప్పర్ ను ఢీకొట్టిన బైక్..
- కురవి మండలం అయ్యగారిపల్లి వద్ద ఘటన
- మృతుల స్వగ్రామం సూదనపల్లిలో తీవ్ర విషాదం



ఘటనా స్థలంలో మృతి చెందిన యువకులు

అక్షరదర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. గురువారం ఉదయం రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం... కురవి మండలం సూదనపల్లి గ్రామానికి చెందిన వల్లపు కుమారస్వామి (18), వెంపటి విశాల్ (22) ఇద్దరూ బైక్‌పై మానుకోట నుంచి సూదనపల్లికి వెళ్తున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో దుప్పటి కప్పుకుని వాహనం నడుపుతున్నారు. ఈక్రమంలోనే దుప్పటి కళ్లకు అడ్డురావడంతో ముందు కనిపించకపోవడంతో అయ్యగారిపల్లి స్టేజీ వద్ద 365 జాతీయ రహదారి పక్కన ఆగివున్న టిప్పర్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టారు. దీంతో తీవ్రగాయాలతో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. విషయం తెలుసుకున్న కురవి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం మానుకోట ఏరియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

### రెడ్యానాయక్ పరామర్శ

కురవి మండలం అయ్యగారిపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సూదనపల్లి గ్రామానికి చెందిన ఇరువురు యువకులు మృతి చెందగా మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో కుటుంబ సభ్యులను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పరామర్శించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కుటుంబసభ్యులను ఓదార్చి.. అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# 105 అభ్యర్థనలు..

- స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై బహిరంగ విచారణ
- డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సమావేశం
- హాజరైన బీసీ కుల సంఘాలు, రాజకీయ ప్రతినిధులు
- అభిప్రాయాలు, విజ్ఞప్తుల స్వీకరణ..

అక్షరదర్బార్, హనుమకొండ: స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల కోసం ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి బహిరంగ విచారణ చేపట్టినట్లు డెడికేటెడ్ బీసీ కమిషన్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజల నుండి బహిరంగ విచారణ నిర్వహించారు. డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, కార్యదర్శి బి.సైదులు అభ్యర్థనలను స్వీకరించారు. ఈసందర్భంగా కమిషన్ ఛైర్మన్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. బహిరంగ విచారణలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వివిధ బీసీ కులసంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల నుండి అభిప్రాయాలు, విజ్ఞప్తులను స్వీకరించినట్లు చెప్పారు. ప్రజలు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుండి వచ్చిన అభ్యర్థనల నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వివిధ కులసంఘాల నుండి డెడికేటెడ్ బీసీ కమిషన్ కు 105 అభ్యర్థనలు అందాయని అధికారులు వెల్లడించారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ డీడీ రమేష్, బీసీ సంక్షేమశాఖ హనుమకొండ డీడీ జీ రాం రెడ్డి, వరంగల్, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగామ జిల్లాల బీసీ సంక్షేమశాఖ అధికారులు పుష్పలత, నరసింహాస్వామి, రవీందర్ రెడ్డి, శైలజ, రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



అక్షర దర్బార్ voice of the people
గురువారం
21.11.2024
www.aksharadarbar.com





- షరతులతో 25న నిర్వహించాలంటూ హైకోర్టు ఆదేశాలు
- మానుకోటలో మోహరించిన పోలీసులు
- ఎస్పీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ కవాతు..
- ఘటనపై తీవ్రంగా స్పందించిన కేటీఆర్..
- సీఎం రేవంత్‌రెడ్డిపై ఫైర్

## బీఆర్ఎస్ మహాధర్నాకు
# గ్రీన్ సిగ్నల్

అక్షరదర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న గిరిజన రైతు మహా ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గిరిజన రైతు ధర్నాకు షరతులతో కూడిన అనుమతించింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 25న సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేం దుకు హైకోర్టు పర్మిషన్ ఇచ్చింది. వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే బీఆర్ఎస్ మాత్రం 50 వేల మందితో మహా ధర్నా చేపడతామని మొదట ప్రకటించింది. ఇప్పుడు హైకోర్టు తీర్పుతో.. తక్కువ మందితోనే ధర్నా కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది. మానుకోటలో గిరిజన రైతుల మహాధర్నాకు అనుమతి కోరుతూ బీఆర్ఎస్ పార్టీ పోలీసుల అనుమతి కోరింది. కానీ, పోలీసులు ఈ ధర్నాకు అనుమతి నిరాకరిం చారు. తొలుత పోలీసులు ఎలాంటి నిర్ణయం ప్రకటిం చకపోవడంతో.. బీఆర్ఎస్ ముఖ్యనేతలంతా జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. చివరకు ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించ డంతో.. హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న ధర్మాసనం.. బీఆర్ఎస్ మహా ధర్నాకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా,, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో నేడు మానుకోటలో పోలీసులు 144 సెక్షన్‌అమలుచేశారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో భారీగా పోలీసు బలగాలు పట్టణంలో మోహరించి కవాతు చేపట్టారు.

### ఇదేం పాలనంటూ కేటీఆర్ ఫైర్

బీఆర్ఎస్ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించ డంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఆయన.. ఇదేం పాలన అంటూ సీఎం రేవంత్‌పై ఘాటైన విరమ్శలు చేశారు. మహబూబాబాద్‌లో ఇప్పుడు ఎన్నికలే లేవు.. మరి ఈ పోలీసుల లాంగ్ మార్చ్ ఏంటి..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు. అక్కడ గొడవలు ఏం జరగలేదు.. మరి పోలీసుల హెచ్చరికలు ఎందుకు..? అని ప్రశ్నించారు. అసలు మహబూబాబాద్ జిల్లా మానుకోటలో ఏం జరుగుతుంది..? అని ఆయన ట్విట్టర్‌లో ప్రశ్నించారు.



# భద్రత.. బాధ్యత

- మహిళల భద్రత, రక్షణకూ అధిక ప్రాధాన్యం
- మహిళా సాధికారతపైనే దేశ ప్రగతి
- మహిళా సివిల్, ఏఆర్ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క.. ఎంపీ కావ్య

అక్షరదర్బార్, మామునూరు: అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకుసాగుతున్న కాంగ్రెస్ సర్కార్ మహిళల భద్రత, రక్షణకూ అధిక ప్రాధాన్యమిస్తున్నదని మంత్రి సీతక్క, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం ఖిలా వరంగల్ మండలం మామునూరు పోలీసు శిక్షణ కళాశాలలో ట్రెయినీ మహిళా సివిల్, ఏఆర్ కానిస్టే బుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి మంత్రి సీతక్క, ఎంపీ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క, ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడు తూ... తెలంగాణ ఉమ్మడి 10 జిల్లాల నుంచి మొత్తం 1,1 48 మంది మహిళా కానిస్టేబుళ్లు శిక్షణ పూర్తి చేసుకుని విధు లకు హాజరవుతున్న సందర్భంగా వారికి ఎంపీ శుభాకాం క్షలు తెలిపారు. మహిళల భద్రతకు షీటీంలు ఉన్నాయని, అన్ని జిల్లాల్లోను ప్రత్యేకంగా మహిళా పోలీస్ స్టేషన్లు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. దేశ ప్రగతి మహిళా సాధికా రత మీద ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో డీసీపీ ఈస్ట్ జోన్ రవీందర్, పీటీసీ ప్రిన్సిపల్ పూజ ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల ప్రధానం

అక్షర దర్బార్, దుగ్గొండి : మహిళలు స్వయం ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా రాణించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మహిళలకు సూచించారు . గురువారం తెలంగాణ రాష్ట్ర మహిళ సహకార సాధికారత సంస్థ వారీ అధ్వర్యంలో నర్సంపేట మండలం మధ న్నపేట గ్రామానికి చెందిన 35 మంది మహిళలు కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ మహిళలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంప్ కార్యాలయంలో సర్టిఫికెట్లు అందించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి కోర్సులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని కోరారు.మహిలాబివృద్దితోనే దేశాభి వృద్ధి సాధ్యం అన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికా రత కేంద్రం కోఆర్డినేటర్ పావని, జెండర్ స్పెషలిస్ట్ హర్షిత, SFL సుజాత, వివో అధ్యక్షురాలు వీణ, మహిళా ప్రాంగణం టీం పాల్గొనడం జరిగింది.




# చెక్కుల పంపిణీ..

అక్షర దర్బార్, నర్సింహుల పేట : నర్సింహుల పేట మండల కేంద్రం కు చెందిన మొగలిగాని రామ్మూర్తి,భూక్య రమేష్, ఇటీవల కాలంలో అనా రోగ్యానికి గురికాగా వైద్య ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రామ చంద్రనాయక్ ఆదేశానుసారంగా మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ ఆధ్వర్యంలో 60వేల చెక్కును గురువారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండాలబిక్షం, గౌని యాదగిరి, కాస యాకయ్య, నిమ్మల శ్రీనివాస్, వీరన్న, రేఖ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న జినుకల రమేష్

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు
# పాల్పడితే కఠిన చర్యలు

### మహదేవపూర్ సీఐ రామచంద్రరావు

అక్షర దర్బార్,మహాదేవపూర్: చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మహదేవపూర్ సిఐ రామచంద్రరావు అన్నారు. గురువారం కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా పలిమెల మండలంలోని మోడేడు గ్రామాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన గ్రామస్తు లతోమాట్లాడుతూ గ్రామంలో ఎవరు చెట్టు వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని హెచ్చ రించారు. గ్రామంలోకి ఎవరైనా కొత్తవారు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, మావోయిస్టులకు సహకరించకూడదని సూచించారు అడవిలో జంతువుల కోసం విద్యుత్ తీగలు అమర్చకూడదని అటవీ జంతువులను వేటాడడం లాంటి పనులు చేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలుమల ఎస్సై తమాషా రెడ్డి తోపాటు పలువురు సివిల్ టి జి ఎస్ పి పోలీసులు పాల్గొన్నారు.




# ఏసీబీకి చిక్కిన ఎస్డీఎం

### రూ.20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడి

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సర్వే భూ రికార్డుల అధికారి కార్యాలయంలో సీనియర్ డ్రాఫ్ట్ మాన్ (ఎస్డీఎం) అధికారి జ్యోతి శర్మ బాయ్ గురువారం రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడింది.

# కుటుంబ సర్వేను వేగవంతం చేయాలి..

### ఇంచార్జి కమిషనర్ కే సుష్మ..

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా జరు పుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా పరకాల పట్టణంలోని సర్వే నిర్వహిస్తున్న ఎమ్యూనరేటర్లు వారిని పరీక్షించే సూపర్వైజర్లు సర్వేను వేగవంతం చేసి ప్రతి కుటుంబాన్ని వివరా లను నమోదు చేయాలని పరకాల మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ కే సుష్మ ఆదేశించారు. ఇంచార్జ్ కమిషనర్ మాట్లాడుతూ అన్నివా ర్డులలో సర్వేకు వచ్చినప్పుడు అందుబాటులో లేని కుటుంబాలు, ఎమ్యూనరేటర్లు సర్వేకు రానివారు కుటుంబంలోని అందరి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఒకవేళ వ్యవసాయ భూమి కలిగిన పట్టా పాస్ బుక్ నెంబర్లను తీసుకొని పురపాలక సంఘం కార్యాల యంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.